# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 20-05-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరుగుతోంది.**
2. **బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి.**
3. **టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు నివాళులర్పించారు.**
4. **వర్షాల నేపథ్యంలో జిల్లాల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు.**
5. **రాష్ట్రం నుంచి హజ్‌యాత్రకు వెళ్ళేవారికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని మంత్రి ఎన్.ఎండీ ఫరూక్ తెలిపారు.**

==========================

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం జరుగుతోంది. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహిస్తున్న ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశముందని అధికారులు తెలిపారు. కూటమి ప్రభత్వం 12 నెలల కాలంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలపై ముఖ్యమంత్రి చర్చిస్తున్నారు. అలాగే ఇటీవల రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి- ఎస్ఐపీబీలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం తెలపడంతో పాటు మరిన్ని అంశాలపై చర్చించి ఆమోదం తెలిపే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

--------------------------

బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, బాపట్ల, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలలో తెల్లవారుజాము నుంచి వర్షం కురుస్తోంది. రహదారులపై నీళ్లు నిలిచి.... వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూలడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

ఇదిలా ఉండగా వర్షాల దృష్ట్యా జిల్లాల అధికారులు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాల స్థితిగతులపై సంబంధిత అధికారులతో అమరావతిలో

ఈ రోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారులపై పడిన చెట్లను తొలగించి రవాణాకు ఆటంకం లేకుండా చూడాలన్నారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలన్నారు.

-----------------------------

-----------------------------

టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు నివాళులర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ.. ఆంధ్రకేసరిగా కీర్తిప్రతిష్టతలు పొందిన ఆయన జీవితం అందరికీ స్ఫూర్తి నిస్తుందన్నారు.

మరోవైపు... టంగుటూరి ప్రకాశం పంతులు 68వ వర్ధంతిని పురస్కరించుకుని ఈరోజు ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలోని ఆయన విగ్రహానికి ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా నివాళులర్పించారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పేర్కొంటూ...

..వాయిస్..27 సెకన్లు

కాగా.. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రకాశం పంతులు విగ్రహానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లాది విష్ణు, ఇతర నాయకులు నివాళులర్పించారు.

-----------------------------

ఆపరేషన్ సిందూర్ విజయానికి మద్దతుగా, భారత సైనికుల పరాక్రమానికి దేశం గౌరవ వందనాలను తెలుపుతోంది. సాయుధ దళాలకు సంఘీభావంగా, ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాన్ని అందిస్తోంది. ఇందులో భాగంగా పరమవీర చక్ర గ్రహీత మేజర్ నాయిబ్ సుబేదార్ బనా సింగ్ గురించి తెలుసుకుందాం.

వాయిస్ ..38 సెకన్లు

-----------------------------

రాష్ట్రంలోని పలు జిల్లాల పట్టణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు సమావేశమైయ్యారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కోనసీమ, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలోని రామచంద్రాపురం, పార్వతీపురం, రామగిరి, మహా విశాఖ నగరపాలక సంస్థకు చెందిన ప్రజా ప్రతినిధులతో సమావేశమై పార్టీ అంశాలపై చర్చించారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

-----------------------------

విశాఖపట్నంలో వచ్చే నెల 21వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి సంబంధిత శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో దృశ్య మాధ్యమ సమావేశాన్ని నిర్వహించారు. యోగా దినోత్సవంలో ఐదు లక్షల మంది ప్రత్యక్షంగా పాల్గొనడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గ్రామ స్థాయి వరకు కనీసం రెండు కోట్ల మంది ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. ఆరోగ్య పరిరక్షణకు యోగా ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు కృషి చేయాలని అధికారులకు ఆయన సూచించారు.

---------------------------

రాష్ట్రం నుంచి హజ్‌యాత్రకు బయలుదేరే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేసి నిరంతరం పర్యవేక్షిస్తోందని మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నుంచి రెండో విడతలో 906 మంది ఆంధ్రప్రదేశ్ ప్రయాణికులు నిన్న, ఈ రోజు మూడు విమానాల్లో హజ్ యాత్రకు వెళుతున్నారు. ఈ యాత్రను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హజ్ యాత్రకు వెళ్లే వారికి అన్ని వసతులూ కల్పిస్తున్నామన్నారు.

---------------------------

రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పౌరసరఫరాలమంత్రి, ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో ఆయన నిన్న పాల్గొన్నారు. పాఠశాలల్లో మరిన్ని మెరుగైన ఫలితాలను సాధించేలా ఈ విద్యాసంవత్సరం నుంచి నూతన కార్యాచరణను రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ ..26 సెకన్లు

---------------------------

ధర్తీ ఆబా జన్‌జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అవగాహన కార్యక్రమాలను జూన్ 15 నుండి 30 వరకు నిర్వహించనున్నామని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఈరోజు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాలలో సేవలు, మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని చెప్పారు. ఇందులో భాగంగా గిరిజన గ్రామాలను గుర్తించడం, గ్రామ స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నామని వివరించారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, నివాస ధృవీకరణ పత్రం వంటివి అందజేస్తామని తెలిపారు.

---------------------------

కుక్క కాటు వల్ల వచ్చే రాబిస్ వ్యాధి నివారణకు ఉపయోగించే టీకాలను అందుబాటులో ఉంచాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణ బాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆయన అధ్యక్షతన నిన్న జంతు వ్యాధుల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ బాబు, మాట్లాడుతూ కుక్కలకు కుటుంబ నియంత్రణ శాస్త్ర చికిత్సలు చేయాలని సూచించారు. సంబంధిత శాఖల సమన్వయంతో జంతువుల ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణకు కృషి చేయాలని ఆదేశించారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులను అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎం.వెంకట్రావు కొద్దిసేపటి క్రితం ఆకాశవాణి విజయవాడ కేంద్ర ప్రాంతీయ వార్తావిభాగానికి తెలియజేస్తూ......

.....వాయిస్.... 28 సెకన్లు....

======================